తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం-18- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 83 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# 21న ఓయూలో హాస్టల్ భవనాలను.. ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

- రూ.80 కోట్ల వ్యయంతో 1,200 మంది విద్యార్థులకు వసతి కల్పించే హాస్టళ్లు సిద్ధం
- ఇరవై ఏళ్లలో తొలి సారిగా సీఎం హోదాలో ఓయూలో ప్రసంగించనున్న రేవంత్ రెడ్డి
- గిరిజన సంక్షేమ నిధులతో కొత్త హాస్టళ్ల శంకుస్థాపన, 'సీఎం రీసెర్చ్ ఫెలోషిప్' ప్రారంభం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:
ఉస్మానియా యూనివర్సిటీలో 1,200 మంది విద్యార్థులకు వసతి కల్పించే విధంగా రూ. 80 కోట్ల వ్యయంతో నిర్మించిన రెండు హాస్టల్ భవనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈమేరకు ఓయూ ఉప కులపతి ప్రొ. కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. సి కాశీం ఆదివారం సీఎం నివాసంలో ఆయన్ను కలిసి ఆగస్టు 21న జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. ఇరవై ఏళ్ల కాలంలో ఓయూలోకి ముఖ్యమంత్రి హోదాలో వచ్చి ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డినే అని వారు చెప్పారు.

మిగతా 2లో





# యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలం

- రాష్ట్రానికి కేటాయించిన 9.80 లక్షల టన్నుల్లో ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల టన్నులే వచ్చాయి
- రామగుండం ఫ్యాక్టరీ 145 రోజుల్లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడం ప్రధాన సమస్య
- రైతులు అవసరానికి మించి యూరియా కొనొద్దని సూచన
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ యూరియా కొరత ఉందని మంత్రి ఎద్దేవా
- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:
రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర విమర్శలు చేశారు. కేటాయింపులో 9.80 లక్షల టన్నుల్లో ఇప్పటివరకు కేవలం 5.32 లక్షల టన్నులే వచ్చినట్లు తెలిపారు.
సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన తుమ్మల మాట్లాడుతూ, ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రావాల్సిన 8.30 లక్షల టన్నుల్లో

మిగతా 2లో




# స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై పీఏసీలో చర్చ

- బీసీలకు 42% రిజర్వేషన్‌పై టీపీసీసీ పీఏసీ భేటీ నిర్ణయం
- గాంధీభవన్‌లో 23న జరగనున్న సమావేశంలో ప్రధాన చర్చ
- పార్టీ నిర్ణయం అనంతరం మంత్రివర్గంలో సమీక్షకు యోచన
- కేంద్రం ఆలస్యం చేస్తుండగా రాష్ట్రం స్వయంగా ముందుకు వెళ్లే ప్రయత్నం



# రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేసి డ్రామాలా?

- విపక్షాలపై మోదీ విమర్శలు – రాజ్యాంగంపై డ్రామాలు చేస్తున్నారని ఆరోపణ
- రూ.11,000 కోట్ల ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్డు ప్రారంభం
- బీజేపీ విజయం జీర్ణించుకోలేక విపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్న ఆరోపణ



# ఫ్యూచర్‌సిటీకి ఫ్యూచర్ లేదు

- మాజీ మంత్రి,బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఫార్మాసిటీని రద్దు చేసి ఊహాజనిత ప్రాజెక్టు తెచ్చారని విమర్శ
- రైతులను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్‌పై ఆవేదన వ్యక్తం
- పాఠశాలలు, హాస్టళ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయన్న ఆరోపణ


హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:
ఫార్మాసిటీ భూముల్లో తన కుటుంబ ప్రయోజనాల కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్న రేవంత్ రెడ్డి ఆకాంక్ష నెరవేరదని, ఆయన ఊహాజనిత ఫ్యూచర్‌సిటీకి భవిష్యత్తు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ ప్రాజెక్టును రద్దు చేసి, దాని స్థానంలో వాస్తవం లేని ప్రాజెక్టు ప్రవేశపెట్టారని ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులు కాంగ్రెస్ చేతిలో మోసపోయారని



ఆవేదన వ్యక్తం చేశారు.
ఇక విద్యారంగంపైనా కాంగ్రెస్‌పై దాడి చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు అధ్వాన్న స్థితికి చేరాయని,

మిగతా 2లో

# ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్



- భాజపా పార్లమెంటరీ పార్టీ బోర్డు నిర్ణయం
- రెండు సార్లు లోక్ సభ ఎంపీగా ఎన్నికైన సీనియర్ నేత
- తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం
- ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న రాధాకృష్ణన్

దిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:
ఎన్డీయే తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఆదివారం ఢిల్లీలో సమావేశమైన భాజపా పార్లమెంటరీ పార్టీ బోర్డు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరును ఖరారు చేసినట్టు భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటించారు.

మిగతా 2లో



# రాజ్యాంగాన్ని మనువాదం చేయాలనే కుట్రలో భాజపా

- పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్
- రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్రం
- మూడోసారి అధికారానికి ఓట్ల కుంభకోణమే కారణమని విమర్శ
- రాహుల్‌గాంధీ పోరాటానికి అందరం అండగా నిలవాలన్న పిలుపు
- అంబేడ్కర్ మార్గంలో నడిస్తే ధైర్యం వస్తుందన్న నాయకులు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:
భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు కీర్తిస్తుంటే, కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దానిని మనువాద రాజ్యాంగంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆయన దుయ్యబట్టారు.
ఆదివారం రవీంద్రభారతిలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన 'నేను మనువాదిని కాను.. అంబేడ్కర్వాదిని' అనే జాతీయ సదస్సుకు


మిగతా 2లో

# వరద నీరు వృథా.. మోటార్లు ఆన్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ మంత్రి హరీశ్‌రావు
- ఎల్లంపల్లికి వరదలొచ్చినా మోటార్లు ఆన్ చేయకపోవడంపై విమర్శ
- గాయత్రి, నంది మేడారం మోటార్లతో రోజుకు రెండు టీఎంసీల నీళ్లు సాధ్యం
- ఖాళీగా ఉన్న రిజర్వాయర్లను నింపే అవకాశాన్ని వృథా చేసిందని ఆరోపణ
- మోటార్లను పాడయ్యేలా కుట్ర చేస్తోందని ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్య

సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు:
కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందనే అబద్ధపు ప్రచారాన్ని కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. గోదావరిలో వరద జలాలను ఎత్తిపోసే బదులు వృథాగా సముద్రంలోకి వదిలేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల కోసం రైతులపై పగ తీర్చుకుంటోందని ఆరోపించారు.
ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీ వరద వస్తున్నప్పటికీ మోటార్లు ఆన్ చేయకపోవడం అర్థరహితం అని హరీశ్‌రావు మండిపడ్డారు.

మిగతా 2లో



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# యూరియా సరఫరాలో కేంద్ర ప్రభుత్వం విఫలం

(మొదటి పే.జీ తరువాయి)

స్వదేశీ యూరియా 3.27 లక్షల టన్నులు, దిగుమతి యూరియా 2.05 లక్షల టన్నుల కే పరిమితమైందని తెలిపారు. రామగుండం ఫ్యాక్టరీ 145 పనిదినాల్లో 78 రోజులు ఉత్ప త్తి నిలిచిపోవడం పరిస్థితిని మరింత విషమం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనంగా 80 వేల టన్నుల యూరియా సరఫరా చేయాలని కేంద్రానికి లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. నల్లగొండ, నిజామాబాద్, కరీంనగర్, పెద్ద పల్లి, గద్వాల జిల్లాల్లో అమ్మకాలు అధికంగా నమోదయ్యాయని పేర్కొన్నారు.

యూరియాను ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు అవసరానికి మించి యూరియా కొనకూడదని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. యూరియాకు సంబంధించి అవగాహన లేకుండా మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు రాంచందర్‌రావును తుమ్మల ధ్వజ మెత్తారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా యూరియా కొరత ఉన్నదని ఎద్దేవా చేశారు.



# 21న ఓయూలో హాస్టల్ భవనాలను.. ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పే.జీ తరువాయి)

అదే రోజు ఓయూలోని ఠాగూర్ ఆడిటోరియంలో ప్రొ ఫెసర్లను, విద్యార్థులను ఉద్దేశించి ''తెలంగాణ విద్యా రంగంలో రావాల్సిన మార్పులు, ప్రభుత్వ ప్రణాళిక'' అనే అంశం మీద సీఎం ప్రసంగించనున్నారు.

అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ ఆర్థిక సహాయంతో మరో 300 మంది విద్యార్థులకు వసతి కల్పించే రెండు కొత్త హాస్టళ్ల నిర్మాణాలకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుంది. దాంతో పాటు ఈ కార్యక్రమంలో ''సీఎం రీసెర్చ్ ఫెలో షిప్'' అనే పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొంటారని నిర్వాహకు లు తెలిపారు.





# స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై పీఏసీలో చర్చ


హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ అంశంపై చర్చించేందు కు టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) ఈ నెల 23న సాయంత్రం గాంధీభ వన్‌లో సమావేశమవనుంది.

ఈ భేటీలో బీసీ రిజర్వేషన్లపై పార్టీ పరంగా నిర్ణయం తీసుకుని, అనంతరం మంత్రివ ర్గం దానిని సమీక్షించి ప్రభుత్వ పరంగా ముందుకు వెళ్లనుంది. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు, ఆర్డినెన్సులు ప్రస్తుతం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నా, నెలలు గడుస్తున్నా నిర్ణయం రాకపోవడంతో రాష్ట్రం స్వయంగా జీవో తీసుకువచ్చే మార్గం కూడా పరిశీలనలో ఉంది.

ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, పార్టీ నిర్మాణం, బీసీ రిజర్వేషన్లు వంటి అంశాలు చర్చించనున్నాయి. పీఏసీలో తీసుకున్న ని ర్ణయాల ఆధారంగా క్యాబినెట్ కూడా ఒక నిర్ణయానికి రానుంది. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహే శ్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్



(మొదటి పే.జీ తరువాయి)

1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్, తమిళనాడులోని కోయంబత్తూరు లోక్సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్‌ఇండియా కాయర్ బోర్డు ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు.

2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవ ర్నర్గా బాధ్యతలు చేపట్టిన ఆయన, గతంలో తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్గా ఉన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిని ఎంపిక చేసే అధికారా న్ని ఎన్డీయే పక్షాలు ప్రధాని నరేంద్ర మోదీ, భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగించిన సంగతి తెలిసిందే. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 చివరి తేదీగా నిర్ణయించారు.

**తెలంగాణ ఇన్చార్జ్ గవర్నర్ గా నాలుగు నెలలు..**

సీపీ రాధాకృష్ణన్ ఝార్ఖండ్ గవర్నర్గా పని చేస్తున్న సమయంలో తెలంగాణకు ఇన్చార్జి గవర్నర్ గా 2024 మార్చి 19న నియమితు లయ్యారు. గవర్నర్గా తమిళిసై రాజీనామాతో ఈ బాధ్యతలను ఆయనకు అప్పగించారు. ఇదే సమయంలో పుదుచ్చేరికి ఇన్చార్జి లెఫ్టి నెంట్ గవర్నర్గానూ వ్యవహరించారు. అదే ఏడాది జులై 31 వరకు తెలంగాణ ఇన్చార్జి గవర్నర్గా కొనసాగారు. ఈ నాలుగు నెలల కాలంలో పలు పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేశారు. ప్రభుత్వ బోధనాసుపత్రులు, వైద్య విద్య సంచాలకులు, అదనపు వైద్యవిద్య సం చాలకులు, ప్రిన్సిపాళ్లు, సూపరింటెండెంట్ల పదవీవిరమణ వయసును 65 ఏళ్లకు పెంచే బిల్లుకు, టిమ్స్ యాక్టుకు ఈయన పదవీకా లంలోనే ఆమోదం లభించాయి. సౌమ్యుడి గా పేరున్న రాధాకృష్ణన్ రాష్ట్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు కొనసాగించారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేసి డ్రామాలా?

దిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:

ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ''అధికారంలో ఉండగా రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేసి, చట్టాలను కాలరాసి, అంబేడ్కర్ ఆశయాల ను పాతర వేసినవారే నేడు అదే రాజ్యాంగ ప్రతులను తలపై పెట్టుకొని డ్యాన్సులు చేస్తు న్నారు. డ్రామాలాడుతున్నారు'' అని మండి పడ్డారు. రూ.11,000 కోట్లతో నిర్మించిన ద్వారకా ఎక్స్‌ప్రెస్ వే, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్డును ఆదివారం ఢిల్లీలో ఆయన ప్రారం భించారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. ఢిల్లీ, పొరుగు రాష్ట్రాలైన హరియాణా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధికారంలోకి రావడాన్ని విపక్షా లు జీర్ణించుకోలేకపోతున్నాయని ఎద్దేవా చేశారు. ''సామాజిక న్యాయం గురించి పెద్ద మాటలు చెబుతున్న విపక్షాలు అధికా రంలో ఉండగా బడుగు బలహీన వర్గాలను



దగా చేసే చట్టాలు, నిబంధనలు తెచ్చాయి. ఆ తిరోగమన చట్టాలను వందలాదిగా రద్దు చేస్తున్నాం'' అని మోదీ వివరించారు.

**'వికసిత్' నమూనాగా ఢిల్లీ**

ఢిల్లీ, హరియాణా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ ప్రజలు బీజేపీ భుజాలపై పెద్ద బాధ్యత పె ట్టారని మోదీ అన్నారు. వారి ఆకాంక్షలు నెరవేర్చేలా ఆ రాష్ట్రాల్లో తమ ప్రభుత్వాలు పని చేస్తున్నాయని వివరించారు. ''కొన్ని పార్టీలు ప్రజాతీర్పును ఇప్పటికీ అంగీకరిం చలేకపోతున్నాయి. ప్రజల విశ్వాసానికి, క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా బతు కుతున్నాయి. ఢిల్లీలో ప్రజల మధ్య చిచ్చు పెట్టేలా కొన్ని నెలల క్రితం పెద్ద కుట్రలు జరిగాయి.

ఢిల్లీకి వచ్చే తాగు నీటిలో హరియాణా ప్రజలు విషం కలిపారంటూ తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. ఆ ప్రతికూల రాజకీయాల నుంచి ఢిల్లీవాసులకు స్వేచ్ఛ లభించింది. వికసిత్ భారత్‌కు ఢిల్లీని ఆదర్శ నమూనాగా తీర్చిదిద్దుతాం'' అన్నారు. జీఎ స్టీలో అత్యాధునిక సంస్కరణల రూపంలో దీపావళికి దేశవాసులకు డబల్ బోనస్ దక్కనుందని శ్లాబుల తగ్గింపును ఉద్దేశించి పునరుద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలకు సహకరించాలని ప్రజలను కోరారు. వాటితో పేదలు, మధ్య తరగతి ప్రజలతోపాటు చిన్న, పెద్ద వ్యాపారాలకు మేలు జరుగుతుం దన్నారు.

# ఫ్యూచర్‌సిటీకి ఫ్యూచర్ లేదు

(మొదటి పే.జీ తరువాయి)

విద్యపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపిం చారు. ఆడబిడ్డ ఆహ్వానం.. కేటీఆర్ మనసును కదిలించింది

తండ్రి, అన్నయ్యను కోల్పోయిన నవత అనే యువతి తన పెళ్లికి ఆహ్వానించగా, కేటీఆర్ వ్యక్తిగతంగా స్పందించారు. ఆదివారం సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి వెళ్లి నూతన వధూవరు లను ఆశీర్వదించారు. ఈ ఆడబిడ్డ ఆహ్వానం తనను మనస్ఫూర్తిగా కదిలించిందని కేటీఆర్ తెలిపారు.






# రాజ్యాంగాన్ని మనువాదం చేయాలనే కుట్రలో భాజపా

(మొదటి పే.జీ తరువాయి)

ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. కేంద్రంలో భాజపా మూడోసారి అధికారంలోకి రావడంలో ఓట్ల కుంభకో ణమే కారణమని, దానిపై రాహుల్‌గాం ధీ పోరాటం చేస్తున్నారని, ఆయనకు అందరం అండగా నిలవాలని పిలుపుని చ్చారు.

మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యానికి విఘాతం ఏర్పడిందని, రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొందిన అధికారులు, ఉద్యో గులు అభివృద్ధికి దూరంగా ఉన్నవారికి చేయూతనందించాలని పిలుపునిచ్చారు. ఏఐసీసీ ఎస్సీ విభాగం ఛైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ అంబేడ్కర్ మార్గంలో పయనిస్తే పోరాడే ధైర్యం వస్తుందన్నారు. సదస్సులో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఉదిత్రా జ్, తెలంగాణ అధ్యక్షుడు కె.మహేశ్వర్రా జ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర రావు, హైదరాబాద్ ఆర్డీవో కె.రామకృష్ణ, దళితసేన జాతీయ అధ్యక్షుడు జేబీ రాజు, మాజీ ఎంపీ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి వివేక్‌ను కాన్ఫెడరేషన్ ఆధ్వర్యంలో సన్మా నించారు.

# పొంగుతున్న కృష్ణా, గోదావరి

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:

ఎగువన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌తోపాటు తెలంగాణ, ఏపీలోనూ భారీ వర్షాలు కు రుస్తుండటంతో కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. కాళేశ్వరం త్రివేణీ సంగమం వద్ద గోదావరి, ప్రాణ హిత నదుల ఉధృతి ఆదివారం మరింత పెరిగింది. కాళేశ్వరం వద్ద పుష్కర ఘాట్లను తాకుతూ 9.980 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. అన్నారం (సరస్వ తి) బరాజ్ వద్ద ఇన్‌ఫ్లో 80 వేల క్యూసెక్కు లకు చేరింది.

బరాజ్‌లోని మొత్తం 66 గేట్లు ఎత్తి వరద మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. మేడిగడ్డ బరాజ్‌కి 5.66 లక్షల క్యూసె క్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. మొత్తం 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నా రు. మంథని మండలం సిరిపురం సమీపం లోని పార్వతీ బరాజ్‌కి 1,84,330 క్యూ సెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, అదేస్థాయిలో ఔట్ ఫ్లో కొనసాగుతోంది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రామ న్నగూడెం పుష్కరఘాట్ వద్ద 12.98 మీ టర్లకు గోదావరి నీటి మట్టం చేరుకుంది.

సోమవారం నాటికి మరింత పెరిగే అవకాశమున్నట్లు అధికారులు తెలిపారు. కొండాయి వద్ద జంపన్నవా గు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అధికారులు పడవల ద్వారా మల్యాల, కొండాయి, ఐలాపురం, గోవిందరా జు కాలనీ ప్రజలను తరలిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జర గకుండా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, తహసీల్దార్ జగదీశ్, ఎంపీడీఓ శ్రీనివా స్, పోలీసులు సహాయక చర్యలు చేపట్టా రు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉం చినట్లు ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్ తెలిపారు.



# వరద నీరు వృథా.. మోటార్లు ఆన్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పే.జీ తరువాయి)

''మోటార్లు మీరు ఆన్ చేస్తారా? లేక రైతులతో కలిసి మేమే వచ్చి ఆన్ చేయాలా?'' అంటూ నిలదీశారు. ఎల్లంపల్లికి 62 వేల క్యూసెక్కుల వరద, కడెం నుంచి లక్షన్నర క్యూసెక్కుల వరద వస్తోందని వివరించారు.

గాయత్రి పంపుహౌస్, నంది మేడారంలో మోటార్లు ఆన్ చేస్తే రోజుకు రెండు టీఎంసీల నీళ్లు మిడ్‌మానేరులోకి చేరుతాయని చెప్పారు.

వారం కిందటే మంత్రి ఉత్తమ్‌కు లేఖ రాసినా స్పందన లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగ ర్, కొండపోచమ్మసాగర్, బస్వాపూర్ రిజర్వా యర్లు ఖాళీగా ఉన్నాయని, వరద జలాలతో నింపే అవకాశాన్ని ప్రభుత్వం వృథా చేసు కుందని అన్నారు. ''వానలు తక్కువగా కురు స్తున్నా, వరద నీటిని ఎత్తిపోస్తే యాసంగిలో లక్షల ఎకరాల్లో పంటలు పండుతాయి. కానీ



ప్రభుత్వం చిల్లర రాజకీయాలు మానుకోవ డం లేదు'' అని విమర్శించారు.

**మోటార్లు పాడయ్యేలా కుట్ర!**

కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్ల నిర్వహణలో ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని హరీశ్‌రావు ఆరోపించారు. తరచూ ఆన్, ఆఫ్ చేస్తూ పాడ య్యేలా చూస్తున్నారని, దీంతో వేల కోట్ల నష్టం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించా రు. బీహెచ్ఈఎల్ కూడా ఈ విషయం పై హె చ్చరించిందని తెలిపారు. ''మోటార్లు పాడ య్యేలా చేసి బీఆర్ఎస్‌ను బద్నాం చేయాలనే ప్రయత్నమా?'' అని ప్రశ్నించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
సోమవారం-18- ఆగస్టు 2025
వరంగల్






# పట్టు వస్త్రాలు కానుకగా... ఆశీస్సులు ఆప్యాయతగా

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లాలో ఆదివారం పండుగ వాతావరణం తలపించింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వరుస శుభకార్యాల్లో పాల్గొని ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఆదిత్య ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం, గంగమ్మతల్లి ఆలయంలో బోనాల జాతరలో పాల్గొని భక్తులతో కలిసిపోయారు. అనంతరం మల్లేపల్లిలోని బీఆర్కే ఫంక్షన్ హాల్‌లో పురం ఉపేందర్ కుమారుని వివాహం, నేలకొండపల్లి ఏఎంసీ మార్కెట్ యార్డులో చిలకల రాములు కుమారుని వివాహం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో వరుసగా జరిగిన పెళ్లిళ్లు, నిశ్చితార్థాలు, రిసెప్షన్లకు హాజరై ఆశీర్వచనాలు అందించారు. వెంకటగిరి క్రాస్ రోడ్‌లోని శ్రీహర్ష కన్వెన్షన్, నాయుడుపేట పీవీఆర్ గార్డెన్స్, రెడ్డిపల్లి ఏఆర్ గార్డెన్స్, సత్య నారాయణపురం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లలో జరిగిన వివాహ వేడుకల్లో పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. ఖమ్మం నగరంలోని రామన్నపేట, ఉషాహరి కన్వెన్షన్, సిటీ సెంట్రల్ కన్వెన్షన్, ఎస్ఆర్ కన్వెన్షన్, పుట్టకోటతో పాటు అనేక ప్రాంతాల్లో జరిగిన శుభకార్యాల్లోనూ పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీలో శెట్టిపల్లి వెంకటేశ్వర్లు మనమరాళ్ల ఓణీల అలంకరణ వేడుకలోనూ మమేకమయ్యారు. ప్రతీ చోటా పట్టు వస్త్రాలను కానుకగా అందజేస్తూ... ఆత్మీయత నిండిన ఆశీస్సులను మంత్రి పొంగులేటి వారికి అందించారు.



# సిపిఎస్ అంతమే పి ఆర్ టి యు లక్ష్యం

- మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణచేసిన పి ఆర్ టి యు ఉమ్మడి రాష్ట మాజీ అధ్యక్షులు
- పేరి వెంకట్ రెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

సిపిఎస్ అంతమే లక్ష్యంగా పి ఆర్ టి యు సంఘం పని చేస్తుందని ఉమ్మడి రాష్ట్ర మాజీ అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి అన్నారు ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రములోని జిల్లా శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఉపాధ్యాయ, ఉద్యోగస్థులకుఆశనిపాతంగా మారినటువంటి టువంటి కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ను సమూలంగా రూపుమాపడానికి తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద ఉపాధ్యాయ సంఘమైన పి ఆర్ టి యు టీఎస్ పూనుకుందని, దానిలో భాగంగానే సంఘ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 01 న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద గల ధర్నా చౌక్ నందు తలపెట్టిన మహాధర్నా కు సంబంధించిన మహాధర్నా పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు.

వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... సిపిఎస్ ను సంపూర్ణంగా అంతం చేసి ఓ పి ఎస్ ను తీసుకొచ్చే బాధ్యత పి ఆర్ టి యు సంఘం తీసుకుందని, ఈ మహాధర్నాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు హాజరై, ప్రతి సిపిఎస్ ఉపాధ్యాయుడు మహాదర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు మహాధర్నా ను విజయవంతం చేయాలని తెలియజేయడం కోరారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మోరెడ్డి బౌద్ధారెడ్డి, సూర చంద్రశేఖర్, జిల్లా టిఇజెఎసి కన్వీనర్ సూగూరు వరప్రసాద్ రావు, టి ఎస్ సి పి ఎస్ ఇ యు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మద్దిలేటి, రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి మోహన్ బాబు 15 మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు,సీనియర్ కార్యకర్తలు, సంఘ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, షూ పంపిణీ..

- దాత ప్రవాస భారతీయురాలు స్వాతిని సన్మానించిన ఎంఈఓ..

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తల్లాడ మండలంలోని అంజనాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రవాస భారతీయురాలు అనుమోలు స్వాతి బ్యాగులు, షూ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 40 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, అంజనాపురం గ్రామం మాజీ సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ఎంపీటీసీ కొమ్మినేని ప్రభాకర్ చేతుల మీదుగా అందించారు అనంతరం స్వాతిని ఎంఈఓతో పాటు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వీటిని అందించినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.





# స్మార్ట్ కిడ్జ్ లో సందడిగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- శోభాయమానంగా అలంకరించిన బృందావనం.
- ఉట్టి కొట్టి సంబరాలని ఉర్రూతలూగించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు.
- చిన్ని కృష్ణుడు,రాధా,గోపికల వేషధారణలో మురిసిపోయిన చిన్నారులు.

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆనంద ఉత్సవాలతో నిర్వహించారు. పాఠశాలలో శోభాయమానంగా బృందావనం సెట్టింగ్ ను తీర్చిదిద్దారు. ఈ బృందావనంలో చిన్ని కృష్ణుడు చేష్టలు, రాధాగోపికల నృత్యాలు, పాలకడవలతో గోపికల అల్లరి తదితర సన్నివేశాలు అందరిని అలరించాయి. పాఠశాల విద్యార్థులు కృష్ణుడి వేషధారణలతో మురిసిపోయారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే వేడుకలను హుషారుగా ,ఉత్సాహంగా నిర్వహించారు.శ్రీకృష్ణుడి వేషధారణలో ఉన్న చిన్నారులు ఉట్టి కొట్టే సన్నివేశంలో పాల్గొన్నప్పుడు రాధా గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులు శ్రీకృష్ణుడిపై రంగు నీళ్లు చల్లే సన్నివేశం మధురానుభూతిని కలిగించింది. పాఠశాలను చిన్ని కృష్ణుల పాదముద్రలతో, రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బోధనలు తెలిపిన భగవద్గీత ద్వారా సమాజ తీరు తెన్నులను, మన జీవన విధానాన్ని మార్చుకునే పద్ధతులను తెలియజేసిందని తెలిపారు. శ్రీకృష్ణుడు పురాణ కాలంలో నిర్వహించిన పద్ధతులు నేటి సమాజాన్ని సంపూర్ణంగా మార్చివేసే విధంగా ఉన్నాయన్నారు.ప్రతి గృహంలో చిన్ని కృష్ణుడి పద్ధతులలో చిన్నారులు చేసే అల్లరి పనులను చూసి తల్లిదండ్రులు మురిసిపోవడం సహజంగా జరుగుతూనే ఉందన్నారు. విద్యార్థులకు ఆధ్యాత్మిక విషయాలతో పాటు చదువులలో ఉత్తమంగా రాణించేలా తమ పాఠశాలలో ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.








## ఈనాటి ఈ బంధం... ఆనాటి అనుబంధం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

కాలం మారినా... వయసులు పెరిగినా... స్నేహబంధం మాత్రం అలానే నిలుస్తుంది. ఆదివారం ఖమ్మం నగరంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఆ నిజానికి సాక్ష్యమైంది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన స్నేహితుడి కుమారుడి వివాహానికి హాజరయ్యారు. ఈ వేడుకలో తన చిన్ననాటి స్నేహితులు, విద్యార్థి దశలో కలసి చదువుకున్న మిత్రులను మళ్లీ కలుసుకోవడం ఆ వేదికను మరింత ఆప్యాయతతో నింపింది.

## లోతట్టు ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలి..

**వైరా ఎస్సై రామారావు సూచన..**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వరద ప్రభావిత ప్రాంతాల వైపు ప్రజలు ఎవరు వెళ్ళద్దు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద పెరిగే ప్రమాదం పొంచి ఉంది ప్రజల అప్రమత్తంగా ఉండాలని వైరా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రామారావు సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ నీటిమట్టం 20 అడుగులు చేరుకొని అలుగులు పారుతున్నవి పర్యాటకు గాని ప్రజలు గాని అలుగులు వద్దకు వెళ్ళవద్దని అలుగులు వద్ద పర్యాటకులను నిషేధించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా స్నానల లక్ష్యం పురం వద్ద వైరా నది ఉదృతంగా ప్రవహిస్తుంది , ప్రజలు ఆ వరద ప్రభావ ప్రాంతాల వైపు ఎవరు వెళ్లొద్దు పోలీసు వారు సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మండలంలో ఏమన్నా వరదలు ఏర్పడితే పోలీసులు సంప్రదించాలని కోరారు.






## పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ డివిజన్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం సహా పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 1 కోటి 53 లక్షల నిధులు మంజూరయ్యాయని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. అలాగే కాలనీలో వరద సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ. 96 లక్షల వ్యయంతో స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్, కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి, రమణయ్య, జాల శ్రీను ప్రతాప్ రెడ్డి, బకారం లక్ష్మణ్, లుకాస్, సల్ల ప్రభాకర్ రెడ్డి, దేవి రెడ్డి, బాసి రెడ్డి, నర్సీ రెడ్డి, తిరుమల్ రెడ్డి, నారాయణ రావు, హరీష్, నంగి శ్రీను, నరేష్, భాష, యాదగిరి, హరి, సత్తి రెడ్డి, రంగా రెడ్డి, రామ్ రెడ్డి, మాధవరావు, జాల వెంకటేశ్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## చిరంజీవి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**తార్నాక, తెలంగాణ ముచ్చట్లు:**

సినీనటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా తార్నాక లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ చిరంజీవి యువత మరియు తార్నాక, లాలాపేట్ చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించగా 50 మంది కి పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బిఆర్ఎస్ నాయకుడు రామేశ్వర్ గౌడ్ హాజరై రక్త శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి యువత నిర్వాహకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకతను, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా చేసిన సేవల గురించి గుర్తు చేసారు. చిరంజీవి జన్మదిన సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆగస్టు 15 నుండి 22 తారీకు వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కేక్ ను కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమం లో చిరంజీవి,పవన్ కళ్యాణ్, రాంచరణ్ అభిమానులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఉత్తమ సేవల ప్రశంసా పత్రము పొందిన హకీమ్ కి ఘన సన్మానం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ఎంపిజే కోశాధికారి ఎండి హకీమ్ ని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఎస్. కే. ఖాసిమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.


స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్టు 15 సందర్భంలో, ఖమ్మం మేయర్ పునకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మునిసిపల్ కమీషనర్ అగస్త్య చేతుల మీదుగా, హకీమ్ కి ఉత్తమ సేవల ప్రశంసా పత్రము అందజేయబడింది. ఈ ఘనతను పురస్కరించుకొని, ఎంపిజే సభ్యులు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎంపిజే అధ్యక్షులు షేక్ ఖాసీమ్, ఉపాధ్యక్షులు ఎండి. జహీర్, ఎండి. రజబాలి, కార్యదర్శులు సయ్యద్ రఫీక్, బి. సతీష్, సభ్యులు ఎండి. గఫార్, ఎస్. కె. హుసేన్ మియా, ఎండి. ఎమ్మాద్, రహేమాన్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఆదివారం ఖమ్మం కార్పొరేషన్, బోనకల్ రోడ్‌లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు హాజరయ్యారు. ఖమ్మం లెనిన్‌నగర్‌కు చెందిన బొడ్లపాటి నాగేశ్వరరావుకరుణ దంపతుల కుమారుడు సాయి చరణ్ వివాహం, హైదరాబాద్ వాస్తవ్యులు దాములూరి కృష్ణారావునాగేంద్రమణి దంపతుల కుమార్తె వైష్ణవితో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నామ నూతన వధూవరులను ఆశీర్వదించి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పిల్లల పాపలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. నామ వెంట కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, మారెడ్డి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.




# గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం కార్పొరేషన్, శ్రీ సత్య సాయి నగర్ వాస్తవ్యులు డాక్టర్ కుసుమరాజు రవి కుమార్, మాలతి దంపతుల నూతన గృహ ప్రవేశం వేడుక తో పాటుగా వారి కుమార్తెలు శ్రీ లక్ష్మి సాయి ప్రణీత, శ్రీ కృతి ఓణీల అలంకరణ కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై దంపతులకు అభినందనలు తెలిపి నూతన గృహ ప్రవేశం చేసుకున్న రవి కుమార్, మాలతి దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సిరిసంపదలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. వారి కుమార్తెల శ్రీ లక్ష్మి సాయి ప్రణీత, శ్రీ కృతి లకు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాదరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.







# దళిత వాడపై వివక్ష.. బోనాల పండుగ పూట కూడా చీకట్లే!



**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో దళిత వాడ ప్రజలు వివక్షకు గురవుతున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామమంతా వెలుగులా మెరిసిపోతుంటే, దళిత వాడ మాత్రం చీకట్లలో మగ్గిపోతోంది. కారణం - పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్యం, వివక్షత.

బీసీ వాడలోని ప్రతి వీధి దీపం వెలిగేలా చూసిన పంచాయితీ సిబ్బంది, అదనంగా ఫోకస్ లైట్లూ ఏర్పాటు చేశారు. కానీ దళిత వాడలో మాత్రం ఒక్క వీధి దీపం కూడా వెలగకుండా వదిలేశారు. పండుగ రోజునా ఇలాంటి వివక్ష తలెత్తడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలో అందరికీ సమాన హక్కులు ఉన్నా, కేవలం దళిత వాడకే మౌలిక సదుపాయాలను నిరాకరించడం ఘోర అన్యాయం. కనీసం వీధి దీపాలు కూడా వెలిగించకుండా నిర్లక్ష్యం వహించిన పంచాయితీ కార్యదర్శిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ఒక వాడ వెలుగులో మునిగిపోతుంటే, మరొక వాడ చీకట్లో మగ్గిపోవడం ఏ విధమైన పాలన?" అని గ్రామస్థులు మండిపడుతున్నారు.





# కమ్యూనిస్టు యోధుడు బొల్లోజు అయోధ్యకు మంత్రి పొంగులేటి నివాళి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య కుటుంబాన్ని ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. మణుగూరు మండలంలోని రామానుజవరం గ్రామానికి వెళ్లిన మంత్రి పొంగులేటి అయోధ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి దుఃఖంలో తాను, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. "ప్రజా హక్కుల కోసం ఎప్పుడూ అణగారని ధైర్యం చూపిన కమ్యూనిస్టు యోధుడు అయోధ్య. ఆయన పేరు వామపక్ష ఉద్యమ చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుంది. ఆయన మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు" అని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కూడా కుటుంబాన్ని పరామర్శించారు. అయోధ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి, సీపీఐ నాయకత్వానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.





# పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్నదానం..

- **అన్నదానాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్, వైరా ఎస్సై**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో బాలిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రంలో బాధితులకు శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ వేణు వైరా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రామారావు చేతుల మీదుగా అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాడుపడిన ఇండ్లు, కూలే ఇళ్లల్లో ఉండవద్దని పునరావాస కేంద్రానికి రావాలని తెలిపారు. వాగులు వంకలు ప్రవహిస్తున్నందున ప్రజలందరూ అవసరమైతేనే తప్ప బయటకు రావద్దని సూచించారు. గత రెండు మూడు రోజుల నుండి వర్షాలు భారీగా కురుస్తున్నందున మండలంలోని ప్రజలందరూ ఇంటి వద్దనే ఉండాలని అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పవన్, పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల నాయకుడు వంగవీటి రంగా..

- **రామచంద్రపురం**
- **విగ్రహావిష్కరణ సభలో వంగవీటి రాధా..**
- **ప్రజల కోసం పోరాడే వ్యక్తి రంగా.. ఎమ్మెల్యే రాగమయి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వంగవీటి రంగా అంటే ఒక్క కాపు కులానికే కాదని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని వంగవీటి రంగ తనయుడు వంగవీటి రాధా అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో సూదా నరసింహారావు ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి రంగ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని ఆదివారం రాత్రి రంగా తరయుడు వంగవీటి రాధా, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దాయనంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాధా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పరితపించే నాయకుడు రంగా అన్నారు.





**చిరకాలం గుర్తుండే నేత వంగవీటి రంగా.. ఎమ్మెల్యే**

సమాజంలో నాయకులు వస్తుంటారు.. పోతుంటారు కానీ నిరంతరం గుర్తుండే నేత వంగవీటి రంగా అని సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ అన్నారు. విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బెజవాడ బొబ్బిలి రంగా అన్నారు. తాను చదువుకునే రోజుల్లో రంగా ఆనాడు విజయవాడలో అనేక సమస్యలు పరిష్కరించే వారిని, ఆయన మరణించిన అనంతరం కొందరు ఆ ప్రాంత ప్రజలు రంగా ఉంటే మా సమస్యలు పరిష్కరించే వారిని తనకు చెప్పేవారని ఆమె గుర్తు చేశారు. సందర్భంగా ఆయన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు.

తొలుత వంగవీటి రాధాకు కల్లూరు నుండి మున్నూరు కాపు సోదరులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి భారీ బైక్ ర్యాలీతో రామచంద్రపురం తీసుకొని వచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు సర్వ నాయకులు ఎడవల్లి కృష్ణ, కట్ల రంగారావు, తోట సుజనారాణి, ఎర్రి నరసింహారావు, పలువురు మున్నూరు కాపు పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.



# కీసర పోలీస్ స్టేషన్‌లో గణేశ్ ఉత్సవం శాంతి కమిటీ సమావేశం

**కీసర, తెలంగాణ ముచ్చట్లు:**

రాబోయే గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు, కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశం జరిగింది. రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశానికి కీసర ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ.అంజనేయులు అధ్యక్షత వహించారు. ఆయా విభాగాల సబ్ ఇన్‌స్పెక్టర్లు కూడా సమావేశంలో పాల్గొన్నారు. కీసర మండల పరిధిలోని గ్రామ పెద్దలు మరియు అన్ని సమాజాలకు చెందిన యువత ఈ సమావేశంలో పాల్గొన్నారు.సుమారు 200 మంది ఈ శాంతి కమిటీ సమావేశానికి హాజరై, రాబోయే గణేష్ ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించడానికి తమ విలువైన సూచనలు పంచుకున్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక







# తాటికాయలలో ఘనంగా పోచమ్మ బోనాలు



- ధర్మసాగర్ మండలంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర
- ఉదయం నుంచే భక్తులతో కోలాహలమైన పోచమ్మ దేవాలయం
- కోళ్లు, మేకలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు
- భక్తి శ్రద్ధలతో మహిళలు బోనాలు సమర్పణ

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

మండలంలోని తాటికాయల గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయ రీతిలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని పండుగను మరింత వైభవోపేతంగా తీర్చిదిద్దారు. ఉదయం నుంచే పోచమ్మ తల్లి గుడి వద్ద కోలాహలం మొదలై భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి పోచమ్మతల్లి దర్శనానికి తరలివచ్చారు.
పోచమ్మ తల్లికి మొక్కులు తీర్చుకునేందుకు భక్తులు కోళ్లు, మేకలను కోసి నైవేద్యం సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవాలయం చుట్టూ పండుగ వాతావరణం నెలకొంది. గ్రామం అంతటా సాంప్రదాయ వాద్యాలు మ్రోగుతూ ఉత్సాహపూరితంగా బోనాల వేడుక సాగింది.
సాయంత్రం మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలు మోసుకుంటూ ఊరంతా ఊరేగి, గానం చేస్తూ పోచమ్మ తల్లి గుడి వద్ద సమర్పించారు. చిన్నారులు, యువతులు కూడా ఉత్సాహంగా బోనాల పండుగలో పాల్గొని సాంప్రదాయాన్ని నిలబెట్టారు.
భక్తులు వందల కొద్దీ టెంకాయలు కొడుతూ ఊరికి శాంతి చేకూరాలని, పంటలు బాగా పండాలని, కష్టాలు తొలగాలని ప్రార్థించారు. గ్రామస్తులంతా కలసికట్టుగా పండుగను నిర్వహించడం వల్ల తాటికాయలలో పండుగ సందడి అలరించింది.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,అన్ని కుల సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# గ్లోబల్ వార్మింగ్‌తో పెరుగుతున్న ప్రకృతి విపత్తులు

**దిల్లీ, తెలంగాణ ముచ్చట్లు:**


ప్రకృతి ఏదీ అట్టిపెట్టుకోదు. మనం ఏదిస్తే దాన్నే అంతకుమించి తిరిగిచ్చేస్తుంది. పర్వతాలకు ఇది మరింతగా వర్తిస్తుంది. అభివృద్ధి పేరుతో చేస్తున్న విధ్వంసానికి ప్రకృతి ప్రతిస్పందనగా తాజాగా దేశవ్యాప్తంగా సంభవిస్తున్న విపత్తులే ఇందుకు నిదర్శనం. వాతావరణ మార్పులకు మానవవ తప్పిదాలు తోడై హిమాలయాలను ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి.
ఆగస్టు 5న ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్ ధరాలీ గ్రామాన్ని నామరూపాల్లేకుండా చేసింది. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి జిల్లాలో ఇటీవల భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. జమ్మూ కశ్మీర్‌లోని కిష్త్‌వాడ్ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ బీభత్సానికి ఏకంగా 65 మందికి పైగా బలయ్యారు. తాజాగా కశ్మీర్‌లోని కథువాలోనూ అదే పరిస్థితి! భారీ పరిమాణం, నిటారుగా ఉండే స్వరూపం హిమాలయాల్లో ఆకస్మిక, తీవ్ర వరదలకు దారి తీస్తుంటుంది.
వీటికి గ్లోబల్ వార్మింగ్ తోడైంది. ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో తరచూ వరదలొస్తున్నాయి. అటవీ నిర్మూలన, భూ వినియోగంలో మార్పులు సమస్య తీవ్రతను పెంచుతున్నట్టు సైంటిఫిక్ రిపోర్ట్స్ అధ్య యనం తేల్చింది. ధరాలి వరదలకు హిమనీ సరస్సు విరుచుకుపడటమే కారణమని నిపుణులు అంటున్నారు.



2013లో కేదార్‌నాథ్‌లో వేలాది మంది బలైన వరదలకు హిమనీ సరస్సు ఉప్పొంగడమే కారణం. 2023లో న్యూకాజిల్ వర్సిటీ అధ్యయనం ప్రకారం 2006 నుంచి 2016 మధ్య ప్రపంచంలో ఏటా ఏకంగా 332 గిగాటన్నుల మంచు కరిగిపోయింది. దీనివల్ల 1990 నుంచి ప్రపంచవ్యాప్తంగా హిమానీ సరస్సుల సంఖ్య 50 శాతం పెరిగింది. ఇది దిగువ ఉండేవారికి పెను ముప్పేనని అధ్యయనం వెల్లడించింది.
డేటాకే దిక్కు లేదు: భారత్‌లో వర్షపాతం, ఉష్ణోగ్రత, తేమ తదితరాలపై డేటా సేకరణ ఉంది. కానీ హిమాలయాలపై లేదు. ప్రత్యేకించి హిమనీనదాల ఔట్ బరస్ట్‌కు సంబంధించి అసలే లేదు. అక్కడ 28,000 సరస్సులున్నాయని హిమనీనద సరస్సులపై ఇస్రో జాబితా చెబుతోంది. 25 హెక్టార్లకంటే ఎక్కువ విస్తీర్ణమున్న సరస్సులనే ఇస్రో పర్యవేక్షిస్తోంది. ముప్పుకు కారణంగా మారుతున్న చిన్న సరస్సులెన్నో ఉన్నాయి.
అభివృద్ధి పనులు, రోడ్లు, వంతెనల నిర్మాణం, ఆవాసాల విస్తరణ. ఇళ్ళు, హోటళ్ళు, లాడ్జీల వంటివి ప్రమాదాన్ని పెంచుతున్నాయి. ఇటీవల ప్రమాదం జరిగిన ధరాలిలో 1996లో నాలుగు భవనాలే ఉన్నాయి. ఇప్పుడక్కడ ఎటు చూసినా ఇళ్లు, లాడ్జీలు, దుకాణాలు, హోటళ్లు, రిసార్టులే! పైగా వాటన్నింటినీ వాలు ప్రాంతాల్లో నిర్మించారు! ఇది అత్యంత ప్రమాదకరమని హిమాలయాల్లో ప్రాకృతిక విపత్తులను అధ్యయనం చేస్తున్న జర్మనీ శాస్త్రవేత్త వోల్ఫ్‌గ్యాంగ్ ష్వాంగ్‌హార్ట్ తెలిపారు.

# ఉక్రెయిన్ సంక్షోభానికి పరిష్కార సూచనలు

ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు అమెరికా, ఐరోపా సమాఖ్య చేస్తున్న ప్రయత్నాలు కొలిక్కి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ దిశగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం స్వీయ సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో ఓ పోస్ట్ పెట్టారు. ''రష్యా విషయంలో భారీ పురోగతి సాధించాం. త్వరలోనే వివరాలు వెల్లడిస్తా'' అని పేర్కొన్నారు.
మరోవైపు, ఉక్రెయిన్ విషయమై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సానుకూల నిర్ణయం తీసుకున్నారని అమెరికా ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్ ప్రకటించారు. ''ఉక్రెయిన్‌కు నాటో కూటమి తరహాలో అమెరికా, ఈయూ 'రక్షణ హామీ' ఇచ్చినా అభ్యంతరం లేదని పుతిన్ చెప్పారు. మొత్తం ప్రక్రియలో ఇదొక కీలక మలుపు. ఇకపై ఉక్రెయిన్ భూభాగాలను ఆక్రమించబోమని హామీ ఇచ్చారు. రష్యాతో విజయవంతంగా ఒప్పందం కుదుర్చుకోనున్నాం.



నాటో కూటమికి గుండెకాయ అయిన క్లాజ్ -5 తరహాలో ఉక్రెయిన్‌కు రక్షణ ఆఫర్ ఇచ్చేందుకు ట్రంప్ సిద్ధపడ్డారు. ఈ ప్రయోజనం కోసమే ఉక్రెయిన్ నాటోలో చేరేందుకు ప్రయత్నిస్తోంది. ఇకపై ఆ అవసరం ఉండదు. ఉక్రెయిన్ నాటోలో చేరొద్దనేదే పుతిన్ ప్రధాన అభ్యంతరం. కనుక ట్రంప్ ఆఫర్ సమస్య పరిష్కారం చూపుతుంది. ప్రక్రియ సజావుగా సాగడానికి సమయం పట్టొచ్చేమో గానీ కచ్చితంగా శాంతి నెలకొంటుంది. మూడున్నరేళ్ల యుద్ధానికి తెర పడుతుంది'' అన్నారు. 5వ క్లాజ్ ప్రకారం 32 నాటో దేశాల్లో దేనిపై శత్రువు దాడి చేసినా అన్ని దేశాలపై ఉమ్మడి దాడిగా పరిగణించి ప్రతి దాడికి దిగుతాయి.

**నేడు ట్రంప్–జెలెన్‌స్కీ భేటీ**

ట్రంప్ సోమవారం జెలెన్‌స్కీతో వైట్‌హౌస్‌లో భేటీ కానున్నారు. పుతిన్‌తో భేటీ వివరాలు, ప్రతిపాదనలను ఆయన ముందుంచనున్నారు. భేటీ విజయవంతమైతే ఈయూ దేశాల అగ్ర నేతలతోనూ ట్రంప్, జెలెన్‌స్కీ సమావేశం అవుతారు. బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, జర్మనీ చాన్సలర్ ఫ్రెడ్‌రిక్ మెర్జ్, ఫిన్లండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్ తదితరులు పాల్గొంటారు. ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరకున్నా అదే తరహాలో రక్షణ హామీ ఇచ్చేందుకు ట్రంప్ ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్టు ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డీర్ లేయిన్ చెప్పారు.

# వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం

**పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆదివారం ఉదయం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలకు సమీపంలో అల్పపీడనం ఏర్పడింది. సోమవారం ఉదయానికల్లా ఇది వాయవ్య దిశలో కదిలి మరింత బలపడి వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత వాయుగుండం దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాల సమీపంలో ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం నాటికి తీరాన్ని దాటే అవకాశం ఉందని వెల్లడించింది. మరోవైపు అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల చక్రవాత ఆవర్తనం కొనసాగుతోంది.**
**ఇది సముద్ర మట్టం నుంచి 9.6 కిలోమీటర్ల ఎత్తువరకు విస్తరించి ఉంది. అల్పపీడనం, వాయగుండం ప్రభావంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షా లు కురుస్తాయని, ఉత్తర ప్రాంత జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది. ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. సోమవారం ఈ మూడు జిల్లాల్లో భారీ వర్షా లు కురిసే అవకాశంఉందని, ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.**
**నైరుతి రుతుపవనాల కదలికలు చురుగ్గా ఉండడంతోపాటు రాష్ట్రమంతటా ఆకాశం మేఘావృతమవ్వడంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పతనమయ్యాయి. ఆదివారం రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు సెల్సియస్ తక్కువగా నమోదయ్యాయి. ఆదివారం గరిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్‌లో 30.8 డిగ్రీ సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 20 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది.**

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# క్యాబేజీ తింటే ఎన్ని లాభాలో తెలుసా..?



క్యాబేజీని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయంటున్నారు నిపుణులు. క్యాబేజీలో పోషకాలు అధికంగా ఉంటాయి. క్యాబేజీలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా నిండి ఉంటాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్, విటమిన్లు కె మరియు సి ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ జీర్ణక్రియ, రోగనిరోధక వ్యవస్థ మద్దతు, ఎముకల ఆరోగ్యానికి సహాయపడతాయి. క్యాబేజీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, అనేక రకాల క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్యాబేజీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది హైడ్రేషన్, బరువు నిర్వహణకు సరైన ఆహారంగా ఉపయోగపడుతుంది. క్యాబేజీని క్రమం తప్పకుండా మీ ఆహారంలో చేర్చుకోవటం వల్ల మంచి పోషకాలు అందుతాయి. 1. మధుమేహం: క్యాబేజీలోని యాంటీహైపెర్గ్లేసీమిక్ లక్షణాలు డయాబెటిక్ నెఫ్రోపతీని తగ్గిస్తాయి. అదనంగా, ఇది మధుమేహాన్ని తగ్గిస్తుంది. రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది. 2. క్యాన్సర్ నివారణ: క్యాబేజీలోని గ్లూకోసినోలేట్స్, ఇతర కూరగాయలలో సల్ఫర్ కలిగిన సమ్మేళనాలు ఉంటాయి. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. ఇది కొన్ని క్యాన్సర్లను నివారిస్తుంది. 3. మెరుగైన జీర్ణక్రియ: క్యాబేజీలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. కడుపు, పేగు లైనింగ్‌ను బలపరుస్తుంది. కడుపు పూతలని నయం చేయడంలో సహాయపడుతుంది. తద్వారా జీర్ణక్రియకు సహాయపడుతుంది. కేలరీలు తీసుకోవడం తగ్గిస్తుంది. 4. వాపు: క్యాబేజీలోని రసాయనాలు కణజాల వాపును తగ్గించడం ద్వారా క్యాన్సర్, గుండె జబ్బులు, మధుమేహం, అల్జీమర్స్ వంటి వ్యాధులను నిరోధించడంలో సహాయపడతాయి. 5. గుండె ఆరోగ్యం: క్యాబేజీ రక్తపోటును తగ్గిస్తుంది. తద్వారా యువత, మధ్య వయస్కులలో గుండె జబ్బులు, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.



# అధిక కొవ్వు వల్ల వచ్చే సమస్యలు

శరీరంలో ఎక్కువ కొవ్వు ఉంటే చాలా సమస్యలు వస్తాయి. అందుకే ఉదయం లేచిన తర్వాత నుంచి పరుగులు, రన్నింగ్ లు అంటూ చాలా కష్టపడతారు చాలా మంది. కొందరు ఏకంగా ఫుల్ డైట్ లో ఉంటారు. శరీరంలో కొవ్వు పెరిగితే దాన్ని కరిగించడం చాలా కష్టమే. ఒక్కసారి కొవ్వు వచ్చిందంటే కొవ్వు తగ్గించుకోవడానికి కష్టపడే వారిని చూస్తే వామ్మో కొవ్వు అని భయపడాల్సిందే. చెప్పడానికి సింపుల్ గా ఉన్న ఆ బాధ బరిస్తేనే అర్థం అవుతుంది. మరి ఈ కొవ్వు వల్ల వచ్చే సమస్యలు ఏంటో తెలుసుకుంటే మరింత టెన్షన్ అవుతుంది.. ఈ రోజుల్లో అధిక కొలెస్ట్రాల్ పెద్ద సమస్యగా మారుతుంది. దీని వల్ల కొందరు ప్రాణాంతక సమస్యలను కూడా ఎదుర్కొంటున్నారు. నిశ్చల జీవన శైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి సమస్యల వల్ల అధికంగా కొలెస్ట్రాల్ పెరుగుతుంది.అయితే శరీర పనితీరుకు కొలెస్ట్రాల్ అవసరం. కానీ ఇందులో మంచి, చెడు కొలెస్ట్రాల్ లు ఉంటాయి. ఏదైనా ఉండాల్సిన పాళ్లల్లో ఉంటేనే శరీరానికి మంచిది. ఇక రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరిగితే ఆరోగ్య సమస్యలు మరింత వచ్చే ఆస్కారం ఉంది.శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువైతే లోపలి కండరాలల్లో తిమ్మిరి వస్తుందని, శరీర భాగాలు బలహీనంగా మారుతాయి అంటున్నారు నిపుణులు. గుండె కండరాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గి, హార్ట్ అటాక్ వచ్చే ఆస్కారం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇక మెదడుకు సరఫరా అయ్యే రక్తంపై ప్రభావం పడి తలనొప్పి, మతిమరుపు వంటి సమస్యలు వస్తాయట. అంతేకాదు గ్యాస్, అజీర్ణం, చర్మంపై దురద, మగవారిలో లైంగిక శక్తి, మంట, వీర్యకణాలు తగ్గడం వంటి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. కొలెస్ట్రాల్ ఉండే ఆహార పదార్థాలను తక్కువ తీసుకోవడం వల్ల ఈ సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. తక్కువ కొలెస్ట్రాల్ ఆహారాలను మాత్రమే తీసుకోవాలి. ఫ్రై చేసినా ఆహారం, నిలువ చేసిన ఆహారం వంటివి తీసుకోకపోవడం మంచిది. అంతేకాదు కొలెస్ట్రాల్ ఎక్కువ ఉన్న ఆహారాలు ఏంటి అని తెలుసుకోవాలి. మీ డైట్ లో ఆరోగ్యకరమైన ఆహారాలను చేర్చుకుంటూ కొలెస్ట్రాల్ తక్కువ ఉన్న ఆహారాలు తీసుకుంటే నో కొలెస్ట్రాల్ నియమం పెట్టుకోండి. అతి సర్వత్రా వర్జయేత్ అని గుర్తు పెట్టుకోండి.


# జీడిపప్పు కన్నా బలాన్నిచ్చే పప్పులు



అధిక శక్తి, అధిక బలం కలిగి ఉండే ఆహారాలు అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేవి బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా పప్పు, వాల్ నట్స్. వీటిలో విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, అల్ఫాలెనోనిక్ యాసిడ్ వంటి ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుందని అలాగే వీటిని తీసుకోవడం వల్ల మనం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చన్న సంగతి మనకు తెలిసిందే. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, సన్నగా ఉన్న వారు, ఎక్కువగా కష్టపడే వారు, బాడీ బిల్డింగ్ చేసే వారు ఈ గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ గింజలు మన ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి ఇవి అధిక ధరలతో కూడుకున్నవి. వీటి ధర కిలో 1000 రూ. పైగా ఉంటుంది.వీటిని కొనుగోలు చేసి కుటుంబంలో అందరూ తినలేరు. అలాంటి వారు వీటికి బదులుగా ఇతర గింజలను కూడా తీసుకోవచ్చు. ఈ గింజలు బాదంపప్పు, జీడిపప్పు అంత శక్తిని, బలాన్ని కలిగి ఉండడంతో పాటు వాటి కంటే చాలా తక్కువ ధరలో లభిస్తాయి. ఇందులో మొదటిది పుచ్చ గింజల పప్పు. స్వీట్ లలో, వంటలల్లో ఈ పప్పును ఎక్కువగా వాడుతూ ఉంటారు. ఇవి తక్కువ ధరలో మనకు లభిస్తాయి. అలాగే 100గ్రాముల పుచ్చగింజల పప్పులో 628 క్యాలరీల శక్తి ఉంటుంది. జీడిపప్పు, పిస్తా పప్పు కంటే వీటిలో శక్తి ఎక్కువగా ఉంటుంది. అలాగే పుచ్చగింజల పప్పులో మిగిలిన వాటి కంటే ఎక్కువగా దాదాపు 34 శాతం ప్రోటీన్ ఉంటుంది. మేక మాంసం, కోడి మాంసం కంటే కూడా ఇందులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. కనుక పుచ్చగింజల పప్పును నానబెట్టి తీసుకోవడం వల్ల ప్రోటీన్, శక్తితో పాటు మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు కలుగుతుంది. ఇక రెండవది పొద్దుతిరుగుడు గింజల పప్పు. 100గ్రాముల పొద్దుతిరుగుడు గింజలపప్పులో 556 క్యాలరీల శక్తి ఉంటుంది. అలాగే 18 నుండి 20 శాతం ప్రోటీన్ ఉంటుంది. అలాగే వీటిలో ఇతర గింజల కంటే విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. 100గ్రాముల పొద్దుతిరుగుడు గింజలల్లో 35 మిల్లీగ్రాముల విటమిన్ ఇ ఉంటుంది. జుట్టు, చర్మం ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు త్వరగా వృద్ధాప్య ఛాయలు దరి చేరకుండా ఉండాలనుకునే వారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడం మంచిది. ఇక మూడవ పప్పు గుమ్మడి గింజల పప్పు. 100గ్రాముల గుమ్మడి గింజలపప్పులో 570 క్యాలరీల శక్తి, 30శాతం ప్రోటీన్ ఉంటుంది. అలాగే ఈ గింజలల్లో జింక్ ఎక్కువగా ఉంటుంది. మన శరీరానికి 7 మైక్రో గ్రాముల జింక్ అవసరమవుతుంది. కానీ గుమ్మడి గింజలల్లో 7.7 నుండి 8 మైక్రోగ్రాముల జింక్ ఉంటుంది. మెదడు చురుకుగా పని చేయడానికి, మేధాశక్తికి, తెలివితేటలు పెరగడానికి జింక్ చాలా అవసరం. గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల మన శరీరానికి కావల్సినంత జింక్ లభిస్తుంది. ఈ విధంగా ఈ మూడు రకాల గింజలను తీసుకోవడం వల్ల చాలా తక్కువ ధరలో మన శరీరానికి కావల్సిన శక్తి, బలం లభించడంతో పాటు ఇతర పోషకాలు కూడా ఎక్కువగా లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.



# కారణం లేకుండా ముక్కు నుంచి రక్తం వస్తుందా ?






కొంతమందికి ఉన్నట్టుండి ఒక్కసారిగా ముక్కునుంచి రక్తం వస్తూ ఉంటుంది. అయితే కొంతమందికి ముక్కు నుండి రక్తస్రావం చాలా సాధారణం. అయితే కొన్నిసార్లు అది భయానకంగా ఉండవచ్చు. ముక్కు నుండి రక్తస్రావం రెండు రకాలు. ముక్కు ముందు భాగంలో ఉన్న రక్త నాళాల నుండి రక్తస్రావం జరిగినప్పుడు ముందు ముక్కు నుండి రక్తం వస్తుంది. అదేవిధంగా ముక్కు వెనుక భాగంలో ఉన్న రక్త నాళాల నుండి రక్తస్రావం జరిగినప్పుడు పృష్ఠ ముక్కు నుండి రక్తస్రావం సంభవించవచ్చు. అలాగే హిమోఫిలియా అనే వ్యాధి కారణంగా కూడా ముక్కునుంచి తరచూ రక్తం రావచ్చు. హిమోఫిలియా అంటే.. హిమోఫిలియా అనేది జన్యుపరమైన వ్యాధి. ఇది ప్రధానంగా మనిషి శరీరంలోని రక్తం పై ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి రక్తం త్వరగా గడ్డకట్టడం సాధ్యం కాదు. గాయం తగిలినప్పుడు రక్త ప్రవాహం అస్సలు ఆగదు. కొన్నిసార్లు రోగి తన ప్రాణాలని కూడా కోల్పోవలసి వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా 10,000 మందిలో ఒకరు దీని బారిన పడుతున్నారు.భారత దేశంలో హిమోఫిలియా.. భారతదేశంలో చాలా తక్కువ మంది మాత్రమే దీని బారిన పడుతున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నివేదిక ప్రకారం భారతదేశంలో 80,000 100,000 వరకు తీవ్రమైన హిమోఫిలియా కేసులు ఉన్నాయని అంచనా. అయితే హిమోఫిలియా ఫెడరేషన్ ఇండియా (హెచ్ఎఫ్ఐ)లో నమోదైన మొత్తం కేసుల సంఖ్య కేవలం 19,000 మాత్రమే. హిమోఫిలియా లక్షణాలు.. సాధారణ గాయాలు, లోతైన గాయాల తర్వాత నిరంతర రక్తస్రావం కావడం, మలం/మూత్రంలో రక్తం కనిపించడం, కీళ్లలో నొప్పి, దృఢత్వం, ఎటువంటి కారణం లేకుండా ముక్కు నుండి రక్తస్రావం, భుజం లేదా మోకాలి పై గడ్డ ఏర్పడటం, చాలా కాలం పాటు తీవ్రమైన తలనొప్పి, విపరీతమైన అలసట హిమోఫిలియా వ్యాధి ప్రధాన లక్షణాలు. వీటిని అస్సలు విస్మరించకూడదంటున్నారు నిపుణులు. ఇవి ప్రాణాంతకం కూడా కావచ్చంటున్నారు. హిమోఫిలియా చికిత్స.. నిపుణుల అభిప్రాయం ప్రకారం హిమోఫిలియా లక్షణాలను ముందుగానే గుర్తిస్తే చికిత్స సాధ్యమవుతుంది. మందులతో పాటు, వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాలలో కూడా దీనికి చికిత్స అందించవచ్చు.ఆరోగ్యకరమైన ఆహారం.. హీమోఫిలియా రోగులు మంచి డైట్ ఫాలో అవ్వాలంటున్నారు నిపుణులు. ఇది రక్తస్రావం నియంత్రించడంలో, రక్తం గడ్డకట్టడాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. హిమోఫిలియా వ్యాధి గ్రస్తులు తప్పనిసరిగా ఐరన్, ప్రొటీన్, కాల్షియం, విటమిన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలంటున్నారు.

# ఆల్కహాల్ మానేయలేకపోతున్నారా?

ఆల్కహాల్ వినియోగానికీ, కాలేయ ఆరోగ్యానికి దగ్గర సంబంధం ఉంది. ఎవరైతే ఆల్కహాల్‌ను అధికంగా తాగుతారో వారి కాలేయం త్వరగా చెడిపోయే అవకాశం ఉంటుంది.అధిక మొత్తంలో ఆల్కహాల్ తీసుకోవడం కేవలం కాలేయ ఆరోగ్యాన్నే కాదు, ఇతర ప్రధాన అవయవాల పనితీరును తగ్గిస్తుంది. ముఖ్యంగా ఆల్కహాల్ సంబంధిత కాలేయ వ్యాధులు వచ్చే అవకాశం పెరుగుతుంది. కాలేయ వ్యాధి ఏడాదికి రెండు మిలియన్ల మంది మరణించడానికి కారణం అవుతుంది. వీరిలో నాలుగు శాతం మంది కేవలం ఆల్కహాల్ కారణంగానే కాలేయ వ్యాధి బారిన పడి మరణిస్తున్నారు. అంటే ప్రతి 25 మందిలో ఒకరు ఆల్కహాల్ కారణంగానే ప్రాణాలు కోల్పోతున్నారు. మన దేశంలో మద్యపాన సంబంధిత కాలేయ వ్యాధుల వల్ల, దీర్ఘకాలిక కాలేయ వ్యాధుల వల్ల మరణిస్తున్న వారి సంఖ్య ఇతర దేశాలతో పోలిస్తే రెండు శాతం కంటే ఎక్కువగా ఉంది. అందుకే ఆల్కహాల్ ను పూర్తిగా మానేయాల్సిన అవసరం ఉంది. ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ మద్యం మానలేక ఎంతోమంది ఆ అలవాటును కొనసాగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురిలో ఒకరు ఆల్కహాల్ తాగుతున్నారు. దీనివల్ల ఆల్కహాల్ సంబంధిత ఆరోగ్య సమస్యలతో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఆల్కహాల్ మన శరీరంపై అనేక రకాలుగా ప్రభావాన్ని చూపిస్తుంది. ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. ఆల్కహాల్ తాగినప్పుడు అది పొట్ట, చిన్న పేగు గోడల ద్వారా రక్త ప్రవాహంలోకి కలిసిపోతుంది. అక్కడ నుంచి మెదడుకు చేరి కేంద్ర నాడీ వ్యవస్థ పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది.

ఆల్కహాల్ జీర్ణాశయంతర పేగులను ఇబ్బంది పెడుతుంది. పొట్ట, పేగుల లైనింగ్‌ను చికాకు పెడుతుంది. పొట్టలో పుండ్లు, అల్సర్లు వచ్చే అవకాశం ఉంది. అలాగే శరీరానికి కావాల్సిన పోషకాలను గ్రహించే శక్తిని కూడా తగ్గిస్తుంది. దీనివల్ల ఆల్కహాల్ తాగే వారిలో విటమిన్ బి12, ఫోలేట్ వంటివి లోపించే అవకాశం ఉంది. ఆల్కహాల్ మానసిక ఆరోగ్యం పై కూడా ప్రభావాన్ని చూపిస్తుంది. ఆనందం, విశ్రాంతి వంటివి దొరకనివ్వదు. నిరాశ, ఆందోళన వంటి డిజార్డర్లను పెంచుతుంది. ఆత్మహత్య ఆలోచనలు కూడా ఎక్కువగానే ఉంటాయి. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం మద్యపానాన్ని పూర్తిగా మానేయాలి. దీనికి బానిసలైన వాళ్ళు పూర్తిగా మద్యపానాన్ని మానలేక ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారు మితంగా తాగడం అలవాటు చేసుకోవాలి. తక్కువ ఆల్కహాల్ కంటెంట్ ఉండే లైట్ బీర్, వైన్ వంటివి ఎంచుకొని తాగడం మంచిది. ఇవి కూడా ఆరోగ్యానికి ఎంతో కొంత హాని చేసినా... పూర్తి మద్యం తాగే కన్నా వీటిని కలిపి తాగడం ఆరోగ్యానికి కొంత నయం. ఆల్కహాల్ తాగేటప్పుడు పుష్కలంగా నీరును తాగండి. దీనివల్ల శరీరం నిర్జలీకరణానికి గురి కాకుండా ఉంటుంది. శరీరం నుండి టాక్సిన్లు కూడా బయటకి పోతాయి. కాలేయంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది.

# కిడ్నీస్టోన్స్‌తో బాధపడుతున్నారా..!



కిడ్నీ స్టోన్స్ సమస్యతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ఇది సర్వసాధారణం ముఖ్యంగా ఈ సమస్య ఎక్కువగా పురుషులలో ఉంటుంది. అయితే ఇలా కిడ్నీల్లో రాళ్లు రావడానికి ముఖ్య కారణం ఎక్కువగా వాటర్ తీసుకోకపోవడం, మంచి ఆహారం తీసుకోకపోవడం అందువలన వైద్యులు మంచి పోషక విలువలు ఉన్న ఫుడ్ తీసుకోవాలని చెబుతుంటారు. అంతే కాకుండా కుంటుంబం చరిత్ర వలన కూడా వస్తాయి. అలాగే ఉప్పు అధికంగా తీసుకోవడం వలన కూడా ఈ సమస్య వస్తుంది. ఇక మూత్రపిండాళ్లో రాళ్లు ఉంటే కనిపించే ప్రారంభ లక్షణాలు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. కిడ్నీల్లో రాళ్లు ఉంటే పొట్ట దిగువన లేదా ఎవగువ భాగంలో శరీరంలో వెనుక భాగంలో విపరీతమైన నొప్పివస్తుంది. మూత్ర విసర్జన చేసే సమయంలో కూడా నొప్పి, ఇబ్బందిగా అనిపించడం జరుగుతుందంట. అంతే కాకుండా మూత్రం రంగు మారడం, వాంతులు, వికారం, చలి జ్వరం లాంటి లక్షణాలు ఏవి కనిపించినా అవి కిడ్నీస్టోన్స్ ప్రారంభ లక్షణాలే అంటున్నారు వైద్యులు. ఈ లక్షణాలు కనిపిస్తే అస్సలే నెగ్లేట్ చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలంట. లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందంటున్నారు నిపుణులు.

# ఆసియా కప్ జట్టు ఎంపికపై ఆసక్తి



ఆసియా కప్ టోర్నీకి భారత జట్టు ఎంపికపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి మొదలయ్యే ఆసియా కప్ కోసం మంగళవారం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ జట్టును ఎంపిక చేయనుంది. అయితే గాయాలతో సహవాసం చేస్తున్న స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా.. ఆసియా కప్ టోర్నీకి అందుబాటులో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీన్ని మరింత బలపరుస్తూ టోర్నీకి అందుబాటులో ఉండబోతున్నట్లు సెలెక్టర్లకు సమాచారమిచ్చినట్టు జాతీయ వార్తా సంస్థలు తమ కథనాల్లో ప్రముఖంగా పేర్కొన్నాయి. దీంతో వెస్టిండీస్ వేదికగా ముగిసిన టీ20 ప్రపంచకప్ టోర్నీ తర్వాత బుమ్రా మళ్లీ టీమ్‌ఇండియా తరఫున టీ20లు ఆడనున్నాడు.

ఇటీవల ఇంగ్లండ్‌తో ముగిసిన అండర్సన్‌టెండూల్కర్ టెస్టు సిరీస్‌లో ముందుగా అనుకున్నట్లుగానే ఐదు మ్యాచ్‌ల్లో మూడింటికే పరిమితమైన బుమ్రా.. ఆసియా కప్‌లో బరిలోకి దిగితే భారత్ పేస్ దళం మరింత పదునెక్కే అవకాశముంది.

ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకుంటున్న సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ లేని లోటును బుమ్రాతో పూడ్చేందుకు సెలెక్టర్లకు ఇది మంచి అవకాశం. దీనికి తోడు కీలక సమయాల్లో ప్రత్యర్థి బ్యాటర్లకు కళ్లెం వేయడంలో ముందుండే బుమ్రా జట్టులో ఉండటం అదనపు బలం కానుంది. భవిష్యత్ సిరీస్‌లను దృష్టిలో పెట్టుకుని బుమ్రాను సెలెక్టివ్‌గా ఆడిస్తున్న టీమ్ మేనేజ్‌మెంట్ అందుకు తగ్గట్లు నిర్ణయం తీసుకునే చాన్స్ ఉంది. టీ20ల్లో ప్రస్తుతం అర్ష్‌దీప్‌సింగ్ ప్రధాన బౌలర్‌గా కొనసాగుతుండగా, హర్షిత్ రానా కీలకంగా ఉన్నాడు. ఇదిలా ఉంటే ఇటీవలి ఐపీఎల్ ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటే హైదరాబాదీ స్పీడ్‌స్టర్ మహమ్మద్ సిరాజ్‌తో పాటు ప్రసిద్ధ్ కృష్ణ బెర్తులు దక్కించుకునే అవకాశాలను కొట్టిపారేయలేం. మొత్తంగా స్లో పిచ్‌లకు చిరునామా అయిన యూఏఈలో బౌలింగ్ కాంబినేషన్‌పై ఆసక్తి నెలకొన్నది.

**శ్రేయాస్, జితేశ్‌కు చాన్స్:**

ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన శ్రేయాస్ అయ్యర్, జితేశ్‌శర్మ తిరిగి టీమ్‌ఇండియా టీ20 జట్టులోకి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఐపీఎల్‌లో పంజాబ్ జట్టును అయ్యర్ ముందుండి నడిపిస్తే లోయార్డర్‌లో ధనాధన్ బ్యాటింగ్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) 18 ఏండ్లలో తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలువడంలో జితేశ్ కీలకంగా వ్యవహరించాడు. ఒకవేళ వీళ్ల ఇద్దరిని టీమ్‌కు ఎంపిక చేస్తే అదే సమయంలో ఆల్‌రౌండర్ శివమ్‌దూబే, హార్డ్‌హిట్టర్ రింకూసింగ్‌ను పక్కకు తప్పించాల్సి ఉంటుంది.

స్పిన్ బౌలింగ్‌లో ధాటిగా ఆడటంలో దిట్ట అయిన శివమ్ దూబేతో శ్రేయాస్‌కు పోటీ నెలకొన్నది. తనదైన రోజున ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో దూకుడుగా ఆడటంలో శ్రేయాస్ ముందంజలో ఉంటాడు. మరోవైపు సంజూ శాంసన్‌కు రిజర్వ్ వికెట్‌కీపర్‌గా వ్యవహరిస్తున్న ధృవ్‌జురెల్‌ను తప్పించి అతని స్థానంలో జితేశ్‌ను తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కీలకమైన లోయార్డర్‌లో ఆఖరి వరుస బ్యాటర్లతో కలిసి దూకుడుగా ఆడటంలో జురెల్ కంటే జితేశ్ ఒకింత ముందున్నాడు.



## అప్పుడు క్రికెటర్.. ఇప్పుడు వరల్డ్ కప్‌లో అంపైర్.. ఎవరీ జెస్సీ..!

క్రికెటర్‌గా దేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆమె ఇప్పుడు విశ్వవేదికపై చరిత్ర సృష్టించనుంది. బ్యాటర్‌గా రాణించిన ఆమె త్వరలోనే అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైర్‌గా వ్యవహరించనుంది. ఆమె పేరు.. షథిరా జకీర్ జెస్సీ. బంగ్లదేశ్ మాజీ క్రికెటర్ అయిన జెస్సీ వన్డే వరల్డ్ కప్ టోర్నీకి అంపైర్‌గా ఎంపికైంది. భారత్ ఆతిథ్యమిస్తున్న ఈ మెగా ఈవెంట్‌లో ఆమె తొలిసారి అంపైరింగ్ చేయనుంది. తద్వారా బంగ్లా నుంచి ప్రపంచ కప్‌లో ఈ బాధ్యతలు నిర్వర్తించిన మొదటి మహిళగా రికార్డు నెలకొల్పనుంది జెస్సీ.

'ఈ అవకాశం కోసం నేను ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నా. ఎట్టకేలకు వరల్డ్ కప్ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేయాలనే నా కల నిజం కానుంది. టీ20 ప్రపంచ కప్‌లోనే అవకాశం వస్తుందనుకున్నా. కానీ, సాధ్యపడలేదు. దేవుడు నాకోసం గొప్ప ప్రణాళికలు వేశాడు. మెగా టోర్నీలో అంపైరింగ్ చేసేందుకు ఆతృతగా ఉన్నాను' అని జెస్సీ భావోద్వేగంతో చెప్పింది. ఈమె కంటే ముందు బంగ్లాకు చెందిన షరిఫొద్దౌలా సైకత్ మాత్రమే (2023లో) వరల్డ్ కప్ మ్యాచ్‌లకు అంపైర్‌గా వ్యవహరించాడు.

# గంభీర్ ఇలాకా.. ఫిక్స్‌డ్ ఫినిషర్లు ఉండరు!

భారత క్రికెట్‌లో ప్రయోగాలు చేయడంలో గౌతమ్ గంభీర్ కోచ్‌గా వచ్చాక ఎక్కువనే చెప్పాలి. అందులో భాగంగా కొన్నిసార్లు ఫలితాలు ప్రతికూలంగా వచ్చినా వాటినుంచి వెనక్కి మళ్లడు. గత ఇంగ్లాండ్ పర్యటనలోనే అతడి ప్రణాళికలు ఏంటో చూశాం. ఇప్పుడు టీ20ల్లోనూ అదే పంథాను అనుసరించేందుకు సిద్ధమవుతున్నట్లు కథనాలు వస్తున్నాయి.

**స్పెషలిస్టులతో..**

"భారత క్రికెట్‌లో ప్రస్తుతం చర్చ సాగుతోన్న అంశం గంభీర్ ఆల్‌ఫార్మాట్ కెప్టెన్ వైపు మొగ్గు చూపిస్తాడు. తన విజన్‌పై ఎప్పుడూ స్పష్టతతోఉంటాడు. టీ20 జట్టులో మార్పు చేసేందుకు సిద్ధమవుతున్నాడు. కాలంతోపాటు పొట్టి ఫార్మాట్‌లోకి వేగంగా మారిపోవడం లేదనే అపవాదు టీమ్‌ఇండియాపై ఉంది. దానిని తొలగించేందుకు టీ20 స్పెషలిస్టులుగా ముద్రపడిన ఆటగాళ్లతో పరిష్కరించాలని గంభీర్ భావిస్తున్నాడు. అందుకు శివమ్ దూబెనే ఉదాహరణగా తీసుకుంటే.. కేవలం ఫినిషర్‌గా మాత్రమే అతడిని పరిగణించకుండా ఏ పాత్ర పోషించాలని సూచిస్తే దానిని పాటించాల్సింది. ఇక్కడ సౌకర్యం అని ఎవరూ భావించకూడదు. ప్రతి పాత్రకు న్యాయం చేయాల్సిందే. మోడర్న్ టీ20 క్రికెట్‌లో నైపుణ్యమే కీలకం. బ్యాటింగ్ ఆర్డర్‌లో నంబర్లు చూసేదేలేదు. దూబె గతంలో మిడిలార్డర్‌లో వచ్చి బౌలర్లపై విరుచుకుపడేవాడు. కానీ, అతడి అవసరం ముందు ఉందనుకుంటే టాప్ ఆర్డర్‌లోనూ ఆడాలి. ఇక్కడ ఎవరూ ప్రత్యేకంగా 'ఫినిషర్లు' అని ఉండరు. అవసరమైనప్పుడు అందరూ పరుగులు చేయాలి'' అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

**ఒకే కెప్టెన్ కిందకు..**

ప్రస్తుతం టెస్టు జట్టుకు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తున్నాడు. మరోవైపు రోహిత్ శర్మ వన్డే సారథిగా ఉన్నాడు. ఇక సూర్యకుమార్ యాదవ్ టీ20లకు కెప్టెన్‌గా ఉన్న సంగతి తెలిసిందే. భవిష్యత్తులో మూడు ఫార్మాట్లకు ఒకరే సారథిగా ఉండే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్, ఆపై సంవత్సరం వన్డే వరల్డ్ కప్‌లు ఉన్నాయి. మరికొద్ది రోజుల్లో ఆసియా కప్ జరగనుంది. ఈ క్రమంలో ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారనేది క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మూడింటి పగ్గాలను గిల్‌కే అప్పగిస్తారన్న ప్రచారమూ ఉంది.



# రన్నరప్ అనాహత్

ఎన్ఎస్‌డబ్ల్యూ స్క్వాష్ బెగా ఓపెన్‌లో భారత యువ ప్లేయర్ అనాహత్ సింగ్ రన్నరప్‌గా నిలిచింది. ఆదివారం జరిగిన టోర్నీ మహిళల సింగిల్స్ ఫైనల్ సందర్భంగా గాయపడ్డ అనాహత్ అర్ధాంతరంగా తప్పుకోవాల్సి వచ్చింది. ఈజిప్టుకు చెందిన రెండో సీడ్ హబిబా హనీతో తుది పోరులో 12తో(9 11, 115, 118, 104)తో వెనుకంజలో ఉన్న క్రమంలో అనాహత్ గాయం బారిన పడింది.

వరల్డ్ ఈవెంట్స్ ఫైనల్లో తొలిసారి బరిలోకి దిగిన అనాహత్ తొలి గేమ్‌ను 119తో కైవసం చేసుకుని దూకుడు మీద కనిపించింది. అయితే ఒక్కసారిగా పుంజుకున్న హనీ 115, 118తో రెండు గేమ్‌లు కైవసం చేసుకుంది. ఫైనల్‌కు ముందు జరిగిన



వేర్వేరు గేముల్లో ఈ 17 ఏండ్ల యువ ప్లేయర్ అద్భుత ప్రదర్శన కనబరిచింది.


# పిల్లలు కనడానికి సిద్ధమవుతున్న రోబోలు!

స్త్రీ, పురుషుల కలయికతో పిల్లలు పుట్టడం సర్వసాధారణం. ఇప్పుడు టెక్నాలజీ పెరగడంతో టెస్ట్ ట్యూబ్ బేబీలు పుడుతున్నారు. సరోగసీ ద్వారా కూడా పిల్లలను కంటున్నారు. అయితే శిశువు పుట్టడానికి మనిషి గర్భమే అవసరం లేదంటూ.. చైనా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. దీనికోసం ప్రత్యేకంగా 'గర్భధారణ రోబోట్'లను సృష్టిస్తున్నారు. వినడానికి ఇది వింతగా ఉన్నా.. దీనికి సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన విషయాలు తెలుసుకోవాలంటే, ఈ కథనం చదవాల్సిందే..

ప్రపంచంలోనే మొట్టమొదటి 'గర్భధారణ రోబోట్'పై చైనా శాస్త్రవేత్తలు పని చేస్తున్నారని, ఇది సజీవ శిశువుకు జన్మనిస్తుందని దిటెలిగ్రాఫ్ నివేదించింది. ఈ టెక్నాలజీ గర్భధారణ నుంచి ప్రసవం వరకు గర్భధారణకు కావలసిన అన్ని విషయాలను అనుకరిస్తుందని నిపుణులు పేర్కొన్నారు.

పిండం అనేది గర్భధారణ రోబో.. కృత్రిమ గర్భంలోనే పెరుగుతుంది. పిండాలకు కావలసిన పోషకాలు అన్నీ కూడా ట్యూబ్స్ ద్వారా అందిస్తారు. అయితే అండం, స్పెర్మ్ ఎలా.. ఎక్కడ ఫలదీకరణం అవుతుందనే విషయాలను ప్రస్తుతానికి శాస్త్రవేత్తలు వెల్లడించలేదు. సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ 'జాంగ్ కిఫెంగ్' నేతృత్వంలోని గ్వాంగ్‌జౌకు చెందిన కైవా టెక్నాలజీ ఈ రోబోను అభివృద్ధి చేస్తోంది.

ఈ టెక్నాలజీ విజయవంతమైతే.. సంతానం లేని జంటలకు లేదా జీవసంబంధమైన గర్భధారణ చేయించుకోవడానికి ఇష్టపడని వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ టెక్నాలజీ పరిణతి చెందిన దశలో ఉందని డాక్టర్ జాంగ్ పేర్కొన్నారు. పిండం.. రోబోట్ కృత్రిమ గర్భంలో పెరగడానికి కావలసిన జాగ్రత్తలు తీసుకుంటున్నాము. ఈ రోబోట్ నమూనా 2026 నాటికి అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. మనిషి గర్భంతో పనిలేకుండా రాబోయే టెక్నాలజీ బాగానే ఉంది. కానీ ఇది ప్రతికూల ప్రభావాలకు దారి తీస్తుందేమో అని కొందరు అభిప్రాయపడుతున్నారు.



తల్లి, బిడ్డల పేగు బంధం లేకపోతే.. పిల్లల మానసిక ప్రభావం ఎలా ఉండబోతుందో అని ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ఇది చట్టపరంగా సాధ్యమేనా?, చట్టాలు దీనికి ఒప్పుకుంటాయా అనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు.

# కొరియా బ్రాండ్ కారుకు డిమాండ్!..

సౌత్ కొరియా బ్రాండ్ అయిన కియా మోటార్స్.. దేశీయ మార్కెట్లో అతి తక్కువ కాలంలోనే అధిక ప్రజాదరణ పొందింది. ఎప్పటికప్పుడు కొత్త కార్లను పరిచయం చేసే ఈ కంపెనీ ఇండియాలో కియా కారెన్స్ క్లావిస్ & కారెన్స్ క్లావిస్ ఈవీ లాంచ్ చేసింది.

కియా ఇండియా లాంచ్ చేసిన ఈ రెండు కార్లు నాలుగు నెలల్లోనే 21,000 బుకింగ్‌లను పొందినట్లు కంపెనీ ప్రకటించింది. కారెన్స్ క్లావిస్ 20,000 కంటే ఎక్కువ బుకింగ్‌లను పొందగా.. క్లావిస్ ఈవీ 1,000 కంటే ఎక్కువ ఆర్డర్‌లను పొందింది. దీన్ని బట్టి చూస్తే మార్కెట్లో వీటికి మంచి డిమాండ్ ఉన్నట్లు స్పష్టం అవుతోంది. కియా కారెన్స్ క్లావిస్ మంచి డిజైన్.. అప్డేటెడ్ ఫీచర్స్ పొందుతుంది. ఇది స్లైడింగ్ అండ్ రిక్లైనింగ్ రెండవ వరుస సీట్లు, వన్‌టచ్ ఎలక్ట్రిక్ టంబుల్, మూడవ వరుస యాక్సెస్‌ను సులభతరం చేయడానికి సెగ్మెంట్‌ఫస్ట్ బాస్ మోడ్ వంటివి పొందుతుంది. ఇందులో 12.3 ఇంచెస్ పనోరమిక్ డిస్‌ప్లేలు, బోస్ 8 స్పీకర్ ఆడియో, 64 కలర్ యాంబియంట్ లైటింగ్, డ్యూయల్ డాష్‌క్యామ్ వంటివి మాత్రమే కాకుండా క్లైమేట్ కంట్రోల్/ఇన్ఫోటైన్‌మెంట్ స్వాప్ స్విచ్ వంటివి కూడా ఉన్నాయి.



# యమహా నయా స్కూటర్..

యమహా దేశీయ మార్కెట్లోకి హైబ్రిడ్ స్కూటర్‌ను పరిచయం చేసింది. 125 సీసీ ఇంజిన్‌తో తయారైన ఈ స్కూటర్ ఐదు రకాల్లో లభించనున్నది. ఫాస్కినో 125 ఎఫ్ఐ హైబ్రిడ్, రేజెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్‌లు అడ్వాన్స్ స్మార్ట్ ఫీచర్స్, స్టైలిష్ లుక్‌తో తయారు చేసింది.

ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ.79,340 నుంచి రూ.1,02,790 ధరల్లో లభించనున్నాయి. స్మార్ట్ మోటర్ జనరేటర్ టెక్నాలజీ, సైలెంట్ స్టార్ట్ అండ్ స్టాప్ సిస్టమ్, నావిగేషన్ సిస్టమ్ వంటి ఫీచర్స్‌తో తయారు చేసింది.



# రుణగ్రహీతలకు ఎస్‌బీఐ షాక్..

ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) కస్టమర్లకు షాకిచ్చింది. గృహ రుణాలపై వడ్డీరేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. కొత్త రుణ గ్రహీతలకు ఈ పెంపు వర్తిస్తుందని తెలిపింది. సవరించిన వడ్డీరేట్లు ఆగస్టు 1 నుంచే అమల్లోకి వచ్చినట్లు వెల్లడించింది.

కాల వ్యవధిని బట్టి ఈ గృహ రుణాల వడ్డీరేట్లలో వ్యత్యాసం ఉంటుంది. అయితే, ఈ రేట్ల గరిష్ఠ పరిమితిని ఇప్పుడు ఎస్‌బీఐ పెంచేసింది. ఇప్పటివరకు ఈ బ్యాంకులో గృహ రుణ రేట్లు 7.50శాతం నుంచి 8.45శాతంగా ఉండగా.. తాజా నిర్ణయంతో ఇది 7.50శాతం నుంచి 8.70 శాతానికి పెరిగింది. అంటే తక్కువ సిబిల్ స్కోరు ఉండేవారికి ఇకపై అధిక వడ్డీరేట్లకు గృహ రుణాలు అందించనుంది.

జీఎస్టీలో మార్పులు.. ఈ వస్తువుల ధరలు తగ్గుతాయ్..!

"సిబిల్ స్కోరు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆధారంగా విధించే వడ్డీరేట్లలో ఎస్‌బీఐ మార్పులు చేసింది. గృహ రుణాలపై మార్జిన్ పెంచుకునేందుకే వడ్డీరేట్లను పెంచాం. అయితే, ఈ పెంపు కేవలం కొత్త కస్టమర్లకు మాత్రమే. ఇప్పటికే తీసుకున్న గృహరుణాలకు ఇది వర్తించదు'' అని బ్యాంకు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కాగా.. దీనిపై ఎస్‌బీఐ నుంచి అధికారిక ప్రకటన రాలేదు.

మరో ప్రభుత్వ రంగ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా తమ గృహరుణాలపై వడ్డీరేట్లను సవరించింది.




గతంలో 7.35శాతం ఉండగా.. ఇప్పుడు దాన్ని 10 బేసిస్ పాయింట్లు పెంచి 7.45శాతానికి తీసుకొచ్చింది. ఎస్‌బీఐ నిర్ణయంతో మిగతా ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు కూడా హోమ్ లోన్‌పై వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# ఏంటీ బ్యూటీ డల్‌గా ఉన్నావు.. ఆలోచనలో పడిన భాగ్యశ్రీ బొర్సే!

అందాల ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బొర్సే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి చాలా తక్కువ సమయమే అయినప్పటికీ యూత్‌లో మాత్రం మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ మధ్య ఎవరినోట విన్నా ఈ అమ్మడు పేరే వినిపిస్తుంది. అంతలా తన అందంతో అందరినీ మాయ చేసింది ఈ బ్యూటీ. భాగ్య శ్రీ బొర్సే మాస్ మహారాజ్ రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ మూవీలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీంతో ఆ మూవీ రిలీజైనప్పటి నుంచి ఈ బ్యూటీ యూత్ లేటెస్ట్ క్రష్ అయిపోయింది. ఇక మూవీ విడుదలై అభిమానులను నిరాశ పరిచినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీంతో ఈ బ్యూటీ వరసగా ఆఫర్స్ అందుకుంటూ దూసుకెళ్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇక ఈ మధ్య విజయ్ దేవరకొండ సరసన, కింగ్ డమ్ మూవీలో కనిపించి మెప్పించింది. కానీ ఈ మూవీలో ఈ బ్యూటీరోల్ అంతగా లేకపోవడంతో ఈఅమ్మడుకు ఇది అంతగా కలిసిరాలేదనే చెప్పాలి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ తన ఫొటోస్ షేర్ చేస్తూ కుర్రకారును మాయ చేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ అమ్మడు తాజాగా, చాలా డల్‌గా, ఏదో ఆలోచిస్తున్నట్లు కూర్చున్న ఫొటోస్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. అందులో ఈ అమ్మడును చూసిన వారందరూ షాక్ అవుతున్నారు. దీంతో ఏంటీ బ్యూటీ చాలా డల్ అయ్యావు.. ఏం ఆలోచిస్తున్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరీ మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# నేను అలా మాట్లాడకుండా ఉండాల్సింది ..

- బాడీ షేమింగ్ వ్యాఖ్యలపై నెటిజన్లు, బాలీవుడ్ సెలబ్రిటీల నుంచి తీవ్ర విమర్శలు
- ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ వేదికగా క్షమాపణలు చెప్పిన మృణాల్

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ గతంలో ఒక ఇంటర్వ్యూలో నటి బిపాసా బసుపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ విషయంపై మృణాల్ తాజాగా స్పందిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా క్షమాపణలు తెలిపారు. వైరల్ అవుతున్న వీడియోలో, మృణాల్ తాను బిపాసా కంటే అందంగా ఉంటానని, ఆమె "కండలు తిరిగిన పురుషుడిలా" కనిపిస్తారని పేర్కొనడం చర్చనీయాంశమైంది. దీనిపై పలువురు నెటిజన్లు, బాలీవుడ్ ప్రముఖులు ఆమె వ్యాఖ్యలను బాడీ షేమింగ్‌గా అభివర్ణిస్తూ తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో స్పందించిన మృణాల్, "అది నేను 19 ఏళ్ల వయసులో సరదాగా మాట్లాడిన వీడియో. ఆ సమయంలో నా మాటల వల్ల ఎవరికైనా నష్టం జరుగుతుందన్న భావన నాకుండేది కాదు. నేను ఎవరినీ అవమానించాలనే ఉద్దేశంతో మాట్లాడలేదు. ఇప్పుడు ఆ వ్యాఖ్యలపై తీవ్రంగా విచారిస్తున్నాను. శరీర సౌందర్యం అంటే ఏమిటో ఇప్పుడు నాకు బాగా అర్థమవుతోంది," అంటూ భావోద్వేగపూరితంగా పేర్కొన్నారు. ఇక బిపాసా బసు కూడా ఈ వివాదంపై పరోక్షంగా స్పందిస్తూ, "మహిళలంతా శారీరకంగా బలంగా ఉండాలి. మగాళ్లా కనిపించకూడదనే పాత ఆలోచనల నుంచి బయటపడాల్సిన అవసరం ఉంది" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు.



# పెద్ద యుద్ధాలు జరుగుతాయంటూ ఉదయభాను కామెంట్స్

తెలుగమ్మాయి అయిన ఉదయభాను సంచలన వ్యాఖ్యలతో హాట్ టాపిక్ అయింది. ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పే ఈ యాంకర్ ఇటీవల త్రిబాణధారి బార్బరిక్ సినిమాపై ప్రమోషన్స్ లో పాల్గొని ఇండస్ట్రీలో యాంకర్‌లకు ఎదురవుతున్న అసమానతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ''ఓ భామ అయ్యో రామ'' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో మాట్లాడుతూ, ఇండస్ట్రీలో కొన్ని గ్రూపులు యాంకరింగ్‌ను సిండికేట్‌లా మార్చేశారని ఉదయభాను వ్యాఖ్యానించారు. అయితే ఆ వ్యాఖ్యలపై నానా రకాల విమర్శలు వచ్చాయి. కొందరు ఆమెకి అవకాశాలు లేక అలా అన్నారని, మరికొందరు వార్తలలో నిలవడం కోసం అలా మాట్లాడారని అభిప్రాయపడ్డారు. తాజాగా దానిపై క్లారిటీ ఇస్తూ.. ''ఆ రోజు నేను జోక్‌గా అన్నా కూడా అది అబద్ధం కాదు. ఈ రంగంలో నాకు ఎదురైన అనుభవాలే నన్ను అలా మాట్లాడేలా చేశాయి. ఎన్నో సార్లు ఈవెంట్‌కు రెడీ అయ్యి వెళ్లాక, ఆ ఛాన్స్ వేరొకరికి వెళ్లిందని తెలిసి వెనక్కి వచ్చాను. కొన్ని ఛానల్స్ నన్ను అడిగి డేట్స్ తీసుకున్నారు, తర్వాత ఎలాంటి సమాచారం లేకుండానే ప్రాజెక్ట్ నుంచి తీసేశారు. తనపై ''హైయెస్ట్ పెయిడ్ యాంకర్'' అనే ట్యాగ్ వేసినప్పటికీ వాస్తవ పరిస్థితి వేరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికొచ్చి చూస్తే, ఎన్ని చెక్కులు బౌన్స్ అయ్యాయో తెలుస్తుంది. ఇది షో ఆఫ్ కాదు, నిజం. తను ఎప్పుడూ సెలెక్టివ్ గా ఉన్నానని, చిన్న ఇంటర్వ్యూలు చేస్తే తనతో పాటు ఉన్న చిన్న యాంకర్ల భవిష్యత్తును దెబ్బతీయడం అవుతుందని, అందుకే అవి ఒప్పుకునే దానిని కాదని ఉదయ భాను పేర్కొంది. ఇండస్ట్రీలో తనపై జరిగిన అన్యాయాలన్నీ త్వరలో బహిరంగంగా చెబుతాను అని ఉదయభాను వెల్లడిరచారు. ఆ రోజు వచ్చినప్పుడు పెద్ద పెద్ద యుద్ధాలే జరుగుతాయి. కానీ నేను మాట్లాడేది ఎవరిని తక్కువ చేయడం కోసం కాదు. వచ్చే తరం కొద్దిపాటి అవగాహన కోసం. తన అభిప్రాయాల్లో ఉండే తాత్వికత (ఫిలాసఫీ) తన చదువుల్లో మాత్రమే కాకుండా, కెరీర్ నేర్పిన జీవిత పాఠాల వలన ఏర్పడిరదని చెప్పారు. అందుకే ప్రస్తుతం ఒక పుస్తకాన్ని రాస్తున్నట్లు తెలిపారు.





# బాక్సాఫీస్ వద్ద 'వార్ 2' జోరు..


బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ కలిసి నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న విడుదలైన ఈ సినిమా కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 108 కోట్ల నెట్ వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ముఖ్యంగా రెండో రోజు కలెక్షన్లలో అనూహ్యమైన పెరుగుదల కనిపించింది. విడుదలైన మొదటి రోజు మిశ్రమ స్పందనతో రూ. 51.50 కోట్లు మాత్రమే వసూలు చేసిన ఈ సినిమా, స్వాతంత్ర్య దినోత్సవమైన రెండో రోజు పుంజుకుంది. ఒక్కరోజే ఏకంగా రూ. 56.50 కోట్లు కలెక్ట్ చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఈ భారీ వసూళ్లతో 2025లో అత్యంత వేగంగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరిన సినిమాలలో ఒకటిగా నిలిచింది. వీఈ సినిమాలో హృతిక్ రోషన్ 'కబీర్' అనే ఏజెంట్‌గా కనిపించగా, జూనియర్ ఎన్టీఆర్ ప్రతినాయకుడి పాత్రలో అద్భుతంగా నటించారు. వీరిద్దరి మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఉత్తరాదిలో హృతిక్ స్టార్‌డమ్ సినిమాకు ప్లస్ అవ్వగా, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ఇమేజ్ భారీ వసూళ్లకు కారణమవుతోంది. రజనీకాంత్ నటించిన 'కూలీ' సినిమాతో పోటీ ఉన్నప్పటికీ 'వార్ 2' తన సత్తా చాటుతోంది. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. కియారా అద్వానీ, అనిల్ కపూర్, అశుతోశ్ రాణా ఇతర కీలక పాత్రలలో నటించారు. భారీ యాక్షన్ ఘట్టాలు, ఉన్నత నిర్మాణ విలువలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

# విజయ్ దేవరకొండతో రొమాంటిక్ పిక్

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా మధ్య ఉన్న బంధం గురించి చాలా కాలంగా పుకార్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జంట ఎప్పుడూ తమ వ్యక్తిగత జీవితంపై స్పష్టత ఇవ్వకుండా, నచ్చినట్లు తిరుగుతూ మీడియాలో హాట్ టాపిక్ అవుతున్నారు. ఆగస్టు 15న రష్మిక షేర్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ మాత్రం వీరి మధ్య ఉన్న కెమిస్ట్రీని తారా స్థాయికి తీసుకెళ్లింది. రష్మిక తన సోషల్ మీడియా ఖాతాలో విజయ్ దేవరకొండతో కలిసి దిగిన పలు ఫొటోలు షేర్ చేసింది. వీటిలో ఓ ఫోటో మాత్రం రొమాంటిక్ కోణాన్ని ఆవిష్కరిస్తుంది.
ఈ పిక్ సడెన్‌గా చూసిన వారంతా వీళ్లిద్దరూ తమ రిలేషన్‌షిప్‌ను ప్రకటించేశారా? అనే సందేహంలో పడ్డారు. అయితే వాస్తవం ఏంటంటే, ఈ పిక్స్ 2018లో విడుదలైన 'గీత గోవిందం' సినిమా షూటింగ్ టైమ్‌లో తీసిన ఫొటోలే. ఈ మూవీకి ఏడేళ్లు పూర్తైన సందర్భంలో రష్మిక ఈ మధుర జ్ఞాపకాలను అభిమానులతో పంచుకుంది. ఆమె తన పోస్ట్‌లో ''ఈ ఫొటోలు నా దగ్గర ఇప్పటికీ ఉన్నాయన్న విషయాన్ని నమ్మలేకపోతున్నాను. 'గీత గోవిందం' నా జీవితంలో చాలా ప్రత్యేకమైన సినిమా. 7 సంవత్సరాలు ఎలా గడిచాయో అర్థం కావట్లేదు,'' అంటూ భావోద్వేగంతో రాసింది.
ఈ ఫొటోలు చూస్తూ నెటిజన్లు మాత్రం మరో కోణంలో కామెంట్లు పెడుతున్నారు. ''విజయ్‌రష్మిక లవ్ ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది'', ''మీ పెళ్లి కోసం ఎదురు చూస్తున్నాం'', ''ఫస్ట్ ఫోటో చూసే షాక్ అయ్యా'' వంటి కామెంట్లు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. మరోవైపు 'గీత గోవిందం' అభిమానులు మాత్రం ఈ జంటను మళ్లీ స్క్రీన్‌పై చూడాలంటూ కోరుతున్నారు. గీత గోవిందం తర్వాత డియర్ కామ్రేడ్ అనే చిత్రంలో ఈ ఇద్దరు కలిసి నటించారు. గీత గోవిందం పెద్ద హిట్ కాగా, డియర్ కామ్రేడ్ మాత్రం అంతగా అలరించలేకపోయింది.



# 'రామాయణం'లో నా పాత్ర చాలా అల్లరిగా ఉంటుంది : సన్నీడియోల్



బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ'. దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు ఉత్సాహంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in